సూర్య www.suryaa.com
18వ వసంతంలోకి ...
సోమవారం 24 మార్చి 2025 పేజీలు 05



ఆదిలాబాద్
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
☆ మంచిర్యాల ★ నిర్మల్ ☆ కొమురం భీం ఆసిఫాబాద్

# కుమ్రంభీం పేరిట అవార్డుల ప్రధానం

# గిరిజన జాతికి గర్వకారణం



**- ఉమ్మడి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గెడం నగేష్**





కుమ్రంభీం

**ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా ప్రతినిధి, సూర్య మేజర్ న్యూస్ :**

కుమ్రంభీం పేరిట సినీ ప్రముఖులకు జాతీయ అవార్డులు అందించడం గిరిజన జాతికి గర్వ కారణమని ఉమ్మడి ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు గెడం నగేష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్స్ లో భారత్ కల్చరల్ అకాడమీ–హైదరాబాద్, ఆదివాసి సాంస్కృతిక పరిషత్ కుమ్రంభీం ఆసిఫాబాద్ ఓం సాయి తేజ ఆర్ట్స్, నవజ్యోతి సాంస్కృతిక సంస్థ సంయుక్తంగా నిర్వహించిన కుమ్రంభీం జాతీయ పురస్కార ప్రధానానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్.పి. డి.వి. శ్రీనివాస్ రావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, పుర్వ ఎన్నికల కమిషనర్, రిటైర్డ్ ఐ.ఎ.ఎస్. పార్థసారధి, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసనసభ్యులు కోవలక్ష్మి, ప్రముఖ చలనచిత్ర నటులు సాయికుమార్, బాబుమోహన్, మిమిక్రీ కళాకారుడు శివారెడ్డి, నాగబాల సురేష్ కుమార్, కుమ్రంభీం మనవడు సోనేరావులతో కలిసి పాల్గొన్నారు.

మిగితా...2లో

10వ తరగతి పునాదిగా

# జీవితంలో ముందుకు సాగాలి

**- మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు**

**మంచిర్యాల,మార్చి 23, సూర్య మేజర్ న్యూస్ :**



ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పునాది వంటిదని, బలమైన పునాది నిర్మించుకుని భవిష్యత్తులో సమర్థవంతమైన దారిలో ముందుకు సాగాలని మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు అన్నారు. ఆదివారం జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం నాయక్‌తో కలిసి జిల్లాలోని మందమర్రి, మంచిర్యాల లోని ప్రీ మెట్రిక్ వెనుకబడిన తరగతుల వసతి గృహాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంచిర్యాల రాజస్వ మండల అధికారి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి జీవితంలో 10వ తరగతి పునాది వంటిదని, బలమైన పునాది నిర్మించుకొని భవిష్యత్తులో మరింత ముందుకు సాగాలని అన్నారు. వసతి గృహాలలో విద్యార్థులు 10వ తరగతి వార్షిక పరీక్షలలో ఏకాగ్రతతో ఉత్తమ ఫలితాలు సాధించాలని తెలిపారు.


జమిలి ఎన్నికల నిర్వహణ వల్ల

# దేశంపై ఆర్థిక భారం తగ్గుతుంది

**- నెన్నల్ మండలంలో వాన్నేషన్ వన్ ఎలక్షన్ కార్యక్రమం**
**- మంచిర్యాల జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కోడి రమేష్**


**బెల్లంపల్లి, మార్చి 23, సూర్య మేజర్ న్యూస్:**

మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గంలోని నెన్నెల మండలంలో వన్ నేషన్ వన్ ఎలక్షన్ కార్యశాలను బీజేపీ మండల అధ్యక్షుడు అంగలి శేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించరు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మంచిర్యాల్ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు కోడి రమేష్ పాల్గొని



మాట్లాడారు. జమిలి ఎన్నికల నిర్వహణ వల్ల దేశంపై ఆర్థిక భారం తగ్గుతుంది. అనేక రకాల వ్యవస్థల సమయం మిగిలిలపోతుంధన్నారు. ఎంపీ మరియు ఎమ్మెల్యే ఎన్నిక ఒకేసారి ఉండడం వలన ఓటు వేయు ఓటర్ కీ సమయం వృధా కాదు అన్నారు.దేశంలో ఒకేసారి ఎన్నికలు జరగడం వలన కేంద్ర ప్రభుత్వాలు ప్రవేశ పెట్టిన పథకాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రజలు పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో నెన్నెల్ మండల మాజీ అధ్యక్షులు శైలందర్ సింగ్ ఠాకూర్, మంచిర్యాల జిల్లా మెంబర్ కోట వంశీ , భూత అధ్యక్షులు కామెర మొగిలి, మెండ కిష్టయ్య, కాల్వ రాజన్న, దుర్గం శంకర్, లింగంపల్లి మహేష్, కోట సమ్మయ్య, నేన్నెల్ మండల బీజేపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆన్లైన బెట్టింగులు...



## ఆగమవుతున్న జీవితాలు..!

**-బెట్టింగులలో యువకులే ఎక్కువ..**
**- ఉద్యోగుల్లోను వ్యసనం - అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న వైనం...!!-ఐపీఎల్ క్రికెట్ తో ఊపందుకోనున్న బెట్టింగ్ పర్వం - రోడ్డున పడుతున్న కుటుంబాలు**

**తిర్యానీ సూర్య మేజర్ న్యూస్**

ఆన్లైన్ బెట్టింగ్ యాప్‌లతో జీవితాలు తగమవు తున్నాయి. వ్యసనాల బారిన యువత ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయి. బెట్టింగ్ యాప్ లు ఫోన్ తెరవగానే రకరకాల పేర్లతో దర్శనమిస్తున్నాయి. నెబ్ సైట్లలో 100 రూపాయలు పెడితే 1000 రూపాయలు ఇస్తామని ఆశ చెప్పి ఉన్నదంతా దోచుకుంటున్నారు.యువకులు ఉద్యోగులు అదే పనిగా ఆన్లైన్లో గేములు ఆడి అప్పుల పాలవుతున్నారు. లోన్లు తీసుకొని మరి బెట్టింగ్ చేస్తూ ఉన్నదంతా పోగొట్టుకొని అప్పులు ఇచ్చిన వారి వేధింపులు తాళలేక చివరికి చేసేదేమీ లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

**-బెట్టింగులలో యువకులే ఎక్కువ.**





ఆన్లైన్ బెట్టింగులలో త్వరగా ఎక్కువ డబ్బులు సంపాదించవచ్చని క్రమంలో యువకులు అడ్డదారి తొక్కుతూ ఆన్లైన్లో గేముల్లో బెట్టింగ్ పెట్టి అప్పుల పాలై ఆర్థికంగా చితికి పోతున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రైవేటు ఉద్యోగులు వ్యాపార రంగాలు అనే తేడా లేకుండా ఇప్పుడు ఈ ఆన్లైన్ బెట్టింగ్ అన్ని రంగాలకు పాకింది. బెట్టింగులు పెట్టి కుటుంబాలు బలైన సంఘటనలు కూడా చోటు నేసుకుంటున్నాయి.ఐపీఎల్ క్రికెట్‌లో కూడా బెట్టింగ్ల పరంపరమారుమూల ప్రాంతమైన తిర్యాని మండలంలో కూడా ఐపిఎల్ క్రికెట్ సందర్భంగా లక్షలలో చేతులు మారుతున్నాయని సమాచారం ఒక్క మ్యాచ్ లో క్రికెటర్ తో పాటు 4'6 క్రికెటర్ వేసే బలు పైన కూడా బెట్టింగ్ కొనసాగుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

**ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు**

**- ఎస్సై శ్రీకాంత్**





ఆన్లైన్ గేమ్‌లో బెట్టింగ్ పాల్పడినట్లు తమకు సమాచారం వస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదు, ముఖ్యంగా యువత ఐపీఎల్ బెట్టింగ్ కు దూరంగా ఉండాలి వీటి ద్వారా కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి మీ వద్ద ఎవరైనా ఐపీఎల్ బెట్టింగ్ కు చేస్తుంటే మాకు సమాచారం అందించండి మీ వివరాలను గోప్యంగా ఉంచుతాం వారిపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం అని తిర్యాణి శ్రీకాంత్ తెలిపారు. యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి కన్నవారి కలలను సహకారం చేస్తూ సమాజంలో మంచి పేరు తీసుకురావాలని సూచించారు.

సూర్య
సోమవారం 24 మార్చి 2025

# కుమ్రంభీం పేరిట అవార్డుల ప్రధానం గిరిజన జాతికి గర్వకారణం

**- ఉమ్మడి ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు గెడం నగేష్**

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ కుమ్రంభీం పేరిట జాతీయ పురస్కారాలు సినీ కళాకారులకు అందజేయడం ఎంతో గర్వకారణమని అన్నారు. నిజాం పాలకులను గడగడలాడించి భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం పోరాడిన మహనీయుడు అని, ఆయన పేరిట చలనచిత్ర నటుడు, డైలాగ్ కింగ్ సాయి కమార్ పురస్కారం అందించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.



జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో కుమ్రంభీం పేరిట జాతీయ పురస్కారాలను



అందించడం జిల్లాకే తలమానికమని అన్నారు. ఈ జిల్లాలో ఎంతో మంది ఉన్నత స్థాయి గిరిజన కళాకారులు ఉన్నారని, ఈ మధ్యనే గుస్సాడీలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం సంపాదించడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఎన్నో పర్యాటక కేంద్రాలు, జలపాతాలు,ప్రముఖదేవాలయాలు, విశాలమైన ప్రకృతి అందాలు పుష్కలంగా ఉన్నాయని తెలిపారు. చలనచిత్ర ప్రముఖులు ఈ ప్రాంతంలో పర్యటించి సినిమాలు, ధారావాహికలు చిత్రీకరించి ఈ ప్రాంత గిరిజన సంస్కృతిని బాహ్య ప్రపంచానిక తెలియజేస్తూ ఆదివాసి యువతకు ఉపాధి అవకాశాలు, ఆదివాసి కళాకారులకు భాగస్వామ్యం కల్పించాలని అన్నారు.

అంతకుముందు కుమ్రంభీం విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ప్రముఖ చలనచిత్ర నటుడు సాయికుమార్ కు కుమ్రంభీం జాతీయ పురస్కారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అరిగెల నాగేశ్వర్ రావు, సిడాం అర్జు, సినీ నటులు, కళాకారులు, పట్టణ ప్రముఖులు, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, గిరిజన సంఘాల నాయకులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు అలీబిన్ అహ్మద్, మండల ప్రజా పరిషత్ ప్రతినిధి అరిగెల మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.



## 10వ తరగతి పునాదిగా జీవితంలో ముందుకు సాగాలి

**- మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు**

**మొదటి పేజీ తరువాయి...**

వసతి గృహాలలో విద్యార్థులకు సన్మార్గాన్ని సూచించేలా అధికారులు విధులు నిర్వహించాలని తెలిపారు. తనిఖీలలో సంక్షేమ అధికారులు, సంబంధిత అధికారులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. బయటి వ్యక్తులు వసతి గృహాలలోకి రాకూడదని, వసతి గృహాలలో మూడు శాఖలకు చెందిన సంక్షేమ అధికారులు ఎల్లవేళలా విద్యార్థుల ప్రవర్తనను పర్యవేక్షిస్తూ వారిని క్రమశిక్షణలో ఉంచాలని, నూతన మెనూ ప్రకారం సకాలంలో పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలని తెలిపారు. విద్యను అభ్యసించేలా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందించాలని, ఆ దిశగా సంక్షేమ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వార్షిక పరీక్షలలో ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులను ప్రోత్సహిస్తూ తగు చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.

**మంచిర్యాల టౌన్, మార్చ్ 23,సూర్య మేజర్ న్యూస్ :**

మంచిర్యాల జిల్లా లోని కేంబ్రిడ్జ్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం జరిగింది.ఈ ఏడు 25 సంవత్సరాల కావున రజితోత్సవ్ వేడుకల లో భాగంగా పూర్వ విద్యార్థుల తమ కుటుంబ సభ్యులు తో పాలుగోన్నారు. ఆనందంగా అట పాటల తో గడిపారు. పాఠశాల లో విద్యార్థి దశ లో తమకు విద్యాబుద్దులు నేర్పిన ఉపాధ్యాయల తో తమ మధుర స్మృతులను నెమరు వేసుకున్నారు.



## రేచినీలో ఇల్లు దగ్ధం

**తాండూర్,సూర్య మేజర్ న్యూస్**

తాండూర్ మండలంలోని రేచిని గ్రామంలో ఆదివారం మధ్యాహ్నం




దండే మల్లన్నకు చెందిన గూనపెంకల ఇల్లు దగ్ధమైంది. సంఘటన స్థలానికి ఫైర్ ఇంజన్ రావడం జరిగింది. మంటల్లో సామాను, నగదు బంగారం కాలిభూడిదయ్యాయి. ఇంట్లో ఎవరు లేకపోవడంతో ప్రాణ నష్టం తప్పింది. కట్టు బట్టలతో రోడ్డున పడ్డ కుటుంబం. ప్రభుత్వం, దాతలు ఆదుకోవాలని బాధిత కుంటంబం వేడుకుంటున్నారు.

## నష్ట పోయిన రైతులను ఆదుకోవాలి-ఎమ్మెల్యే

**కాగజ్ నగర్, సూర్య మేజర్. న్యూస్**

కాగ జ్ నగర్ మండలంలోని విలేజ్ నెంబర్ - 2, 12 , కూలి పోయిన ట్రాక్టర్ షెడ్డు ను, గ్రామాల్లో ఈదురు గాలులు, వడగళ్ల వాన వల్ల జరిగిన పంట నష్టాన్ని పరిశీలించడానికి ఆదివారం సిర్పూర్ శాసనసభ్యులు గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా ట్రాక్టర్ షెడ్లో పలు విరిగిపోయిన కరెంటు స్తంభాలను పరిశీలించి డిఈతో మాట్లాడి యుద్ధ ప్రాతిపదికన కరెంటు సరఫరాను పునరుద్ధరించాలని ఆదేశించడం జరిగింది. ఈదురుగాలులు, వడగళ్ల వాన వలన నష్టపోయిన పరవల్ తోటలు, మామిడి తోటలు , మొక్కజొన్న పంటలను పరిశీలించి, ఎకరానికి రూ. 30 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.పంట చేతికొచ్చే దశలో రైతులకు అపార నష్టం జరిగిందని, సిర్పూర్ నియోజకవర్గంలో వేలాది ఎకరాల పంట నష్టం జరిగిందని, వెంటనే వ్యవసాయ అధికారులు పూర్తిస్థాయి సర్వేలు నిర్వహించి పంట నష్టాన్ని అంచనా చేయాలని తెలిపారు.



అసెంబ్లీ సమావేశాల్లో ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తామని, రైతులెవరూ అధైర్యపడవద్దని సూచించారు.ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పకడ్బందీగా అమలు చేస్తే అతివృష్టి, అనావృష్టి వలన నష్టపోయిన రైతులను పంటల బీమా పథకం ఆదుకుంటుందని, ఇలాంటి పథకం రాష్ట్రంలో అమలు చేయకపోవడం దారుణం అన్నారు. కనీసం ఈ ఖరీఫ్ సీజన్ నుండి ఈ పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో భాజపా జిల్లా కౌన్సిల్ మెంబర్ బికాస్ ఘరామీ, మాజీ ఎంపీపీలు మనోహర్ గౌడ్, కొప్పుల శంకర్, భాజపా జిల్లా సోషల్ మీడియా ఇన్చార్జి అమిత్ బిశ్వాస్, మాజీ ఉప సర్పంచ్ సమీర్ గుప్తా,దీపక్ గెయిన్, అషుతోష్ మండల్, గోవింద్ మండల్, కను కమల్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

## అడెల్లి బోత్ రోడ్డు మార్గాల పనులు పరిశీలించిన మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి

**సారంగాపూర్, సూర్య మేజర్ న్యూస్**

మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి గురువారం బోథ్ మాజీ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావుతో కలిసి అడెల్లి నుండి బోథ్ వరకు పెండింగ్‌లో ఉన్న రోడ్డు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల పురోగతిని అడిగి తెలుసుకుని,త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తర్వాత, అడెల్లి మహా పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధికి తన వంతు సహాయాన్ని అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు అల్లోల మురళీధర్ రెడ్డి, అడెల్లి



గ్రామ మాజీ సర్పంచ్ చూచిరీత రాజేశ్వర్ రావ్ మాజీ డీసీఎంస్ చేర్మెన్ నారాయణ రెడ్డి, మాజీ జడ్పీటీసీ పత్తి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, మండల కన్వీనర్ మాధవ్ రావ్ మాజీ ఎంపీపీ అట్లా మహిపాల్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పీవీ రమణారెడ్డి, హాకీ జిల్లా అధ్యక్షులు పాకాల రాంచందర్ సుమన్ తదితరులు పాల్గొన్నారు.





## రంజాన్ తోఫా పంపిణీ

**నస్పూర్, మార్చ్ 23, సూర్య మేజర్ న్యూస్:**

నస్పూర్ పట్టణంలోని ఏవి ఫంక్షన్ హాల్‌లో ఆదివారం ముస్లిం సోదరీమణులకు, రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల జిల్లా డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆధ్వర్యంలో జరిగినది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ, ఎన్నికలకు సంబంధం లేకుండా ప్రతి సంవత్సరం రంజాన్ పండుగ సందర్భంగా రంజాన్ తోఫా ఇస్తున్నామని అన్నారు.ముస్లీం సోదరిమణులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరంముస్లీం సోదరిమణులు ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు , డీసీసీ అధ్యక్షురాలు సురేఖ ను శాలువాతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు, మహిళా నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాకేంద్రంలో ముగిసిన ఇందిరమ్మ ఇండ్ల మేస్త్రీల శిక్షణ కార్యక్రమం

**నిర్మల్ మార్చి 23, సూర్య మేజర్ న్యూస్.**
హౌసింగ్ డిపార్ట్మెంట్ మరియు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ వారి ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం నిర్మల్ జిల్లాలోని వివిధ మండలాల నుండి ఎంపిక చేసిన తాపీ మేస్త్రీల ఆరు రోజుల శిక్షణ కార్యక్రమం స్థానిక నిర్మల్‌లోని ఎన్టీఆర్ స్టేడియం బిల్డింగ్‌లో ఆదివారంతో ముగిసింది. మేస్త్రీలతో కలిసి ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి సంబంధించిన ముగ్గులను మరియు మోడల్ హౌస్ నిర్మాణానికి సంబంధించి నేర్చుకున్న మెలకువలను హౌసింగ్ పీడీ కె రాజేశ్వర్ అడిగి తెలుసుకున్నారు. శిక్షణ పొందిన మేస్త్రీలు కూడా ఈ శిక్షణ తమకు ఇళ్ల నిర్మాణం చేపట్టే క్రమంలో ఎంతగానో




దోహదపడుతుందని తమకు తెలువని అనేక విషయాలను ఇక్కడ నేర్చుకున్నామని తెలియ చేశారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ ప్రభుత్వం పేదలకు ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం చేపడుతుందన్నారు ఇప్పటికే గ్రామాల్లో ఎంపిక ప్రక్రియ పూర్తి చేస్తున్నామన్నారు జిల్లాలో సరైన నివాసం లేనటువంటి అర్హులైన నిరుపేద ప్రజలకు ఇంటిని నిర్మించి ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని తక్కువ ఖర్చుతో నాణ్యతా ప్రమాణాలతో నిర్మించి ఇవ్వడానికి మేస్త్రీల ప్రాముఖ్యత చాలా ముఖ్యమని నైపుణ్యం కలిగిన మేస్త్రీల కొరత ఉందని ఈ శిక్షణ ఇండ్ల నిర్మాణం కోసం ఎంతగానో ఉపయోగపడుతుందని సూచించారు ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ కె రాజేశ్వర్ మరియు న్యాక్ శిక్షకులు ఎం మహేష్ కుమార్ శిక్షణ పొందిన మేస్త్రిలు పాల్గొన్నారు.

# కేకే ఓసీపీ ని సందర్శించిన డైరెక్టర్

**మందమర్రి, మార్చ్ 23, సూర్య మేజర్ న్యూస్.**
మందమర్రి ఏరియాలోని కేకే ఓసీపీ ని ఆదివారం ఏరియా జీఎం జి దేవేందర్‌తో కలిసి డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్ ),& (పిఎ & డబ్లు), పా, వెంకటేశ్వర్లు సందర్శించారు. ఈ సందర్భంగా వారికి జిఎం జి దేవేందర్ మొక్కను అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం



వ్యూ పాయింట్ నుండి ప్రాజెక్ట్ పని ప్రదేశాలు పరిశీలించడంతో పాటు ఉత్పత్తి, ఉత్పాదకత పై సమీక్షించి, సంబంధిత అధికారులకు పలు సలహాలు, సూచనలు అందించారు. రాబోయే వార్షిక సంవత్సరానికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలను సాధించాలన్నారు. ప్రతి ఒక్కరు అంకిత భావంతో పనిచేసినప్పుడే నిర్దేశిత లక్ష్యాలను చేరుకోవడానికి మార్గం సులువు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజినల్ సేఫ్టీ జిఎం రఘు కుమార్, ఎస్ఓ టు జిఎం విజయ ప్రసాద్, కేకే ఓసి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, కేకే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, ఏరియా ఇంజనీర్ వెంకటరమణ, ఏరియ రక్షణ అధికారి రవీందర్, అన్ని గనుల మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ పత్తి విత్తనాలు ఉన్నాయన్న అనుమానితుల ఇళ్లల్లో పోలీసుల తనిఖీలు.

**బెల్లంపల్లి, మార్చి 23, సూర్య మేజర్ న్యూస్:**
మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో నకిలీ పత్తి విత్తనాలు ఉన్నాయన్న సమాచారంతో అనుమానితుల ఇళ్లల్లో



కన్నెపల్లి ఎస్సై గంగారం ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. అనంతరం ఎస్సై గంగారం మాట్లాడుతూ గ్రామంలోని రైతులకు నకిలీ పత్తి విత్తనాలు, గ్లైపోసిట్ వాడడం వల్ల ఏర్పడే నష్టాలను రైతులకు వివరించారు. నకిలీ పత్తి విత్తనాలు వాడడం వల్ల భూమి యొక్క సారవంతం కోల్పోయి పంటల పూర్తిగా తగ్గిపోయి నష్టాలు ఏర్పడే అవకాశం ఉంటుందని అన్నారు. మండలంలో ఎక్కడైనా నకిలీ విత్తనాలు అమ్మినా, కొనుగోలు చేసిన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.

## పలు అభివృద్ధి పనులకు భూమి పూజచేసిన ఎమ్మెల్సీ దండే విఠల్

**కాగజ్‌నగర్ సూర్య మేజర్ న్యూస్**
పెంచికల్పేట్ మండల కేంద్రంలోని పలు సీసీ రోడ్డు నిర్మాణానికి నేడు లిఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా గ్రామ వాసులు ఆయన స్వాగతం పలికికారు. గత కొన్ని సంవత్సరాల నుండి ఎవరు చేపట్టని అభివృద్ధి కార్యక్రమాలు ఎమ్మెల్సీ చేపడుతున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచికల్పేట్ మండల కేంద్రంలో 45 లక్షల సీసీ రోడ్లు, మరియు ఎస్సీ కమ్యూనిటీ హాల్ బ్యాలేసింగ్ వర్క్ 8 లక్షలు, దర్గాపల్లిలో 10 లక్షలుచే,ద్వాయిలో 10 లక్షలు గొంట్లపేట పోతేపల్లిలో 15 లక్షల రూపాయలతో నిర్మించబడే సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగిందని, గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని, రానున్న రోజుల్లో ప్రతి గ్రామాలకు మూల మూలన సిసి రోడ్ వేయించే బాధ్యత తమ ప్రభుత్వానిదే అని వాక్యానించారు .మిగతా గ్రామాల్లో త్వరలోనే నూతన సీసీ రోడ్ల పనులను ప్రారంభిస్తామని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లాపరిషత్ చైర్మన్ సిడం గణపతి, పెంచికలపేట్ మాజీ జెడ్పిటిసి సభ్యులు సముద్రాల సరిత రాజన్న, దహేగం మండల మాజీ జడ్పీటీసీ సభ్యులు రామారావు, భక్తు రామచందర్, ఇట్యాల మాజీ ఎంపీటీసీ సభ్యులు గజ్జల జయలక్ష్మి సురేష్, మాజీ సర్పంచ్ లు దాసరి చంద్రమౌళి, చౌదర్ శ్రీనివాస్, మరియు రాచకొండ కృష్ణ శంకర్ గౌడ్, రమేష్, ఇలియాస్, తదితరులు పాల్గొన్నారు.



### పేరుకే మున్సిపాలిటీ

# అభివృద్ధి శూన్యం

**- పన్నులు వసులు చేయడంలో ఉన్న శ్రద్ధ అభివృద్ధిలో లేదు- 14సంవత్సరాలుగా రోడ్లు, డ్రైనేజి, త్రాగునీరు లేక ప్రజల ఇక్కట్లు - ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన కాలనీవాసులు**

**లక్షెటిపేట, మార్చి23, సూర్య మేజర్ న్యూస్:**
లక్షెటిపేట మున్సిపాలిటీలోని 15వ వార్డు (అంకతి వాడ)లో నెలకొన్న పలు సమస్యలను పరిష్కారించాలని కోరుతూ.. ఆదివారం రోజు మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావును కలిసి వినతిపత్రం



సమర్పించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ లక్షెటిపేట మున్సిపాలిటి ఏర్పడి ఎనిమిది సంవత్సరాలు గడుస్తున్న అభివృద్ధి మాత్రం శూన్యమని, అధికారులకు పన్నులు వసులు చేయండం పై ఉన్న శ్రద్ధ అభివృద్ధి చేయడంలో లేదని అన్నారు. గత పాలకులు సైతం అభివృద్ధి చేశామని మాటలు చెప్పుకోవడం తప్ప వారు తమ కాలానికి చేసిందేమీ లేదని అన్నారు. తమ కాలనీలలో ఇప్పటివరకు మౌలిక సదుపాయాలైన రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, త్రాగునీరు లేక 14సంవత్సరాల నుండి అనేక ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. తమ కాలనీలో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో దోమల బెడద అధికంగా ఉందని, అలాగే రోడ్డు వ్యవస్థ కూడా బాగుపరచాలని గతంలో అనేక సార్లు మున్సిపల్ అధికారులకు, నాయకులకు విన్నవించుకున్న తమను పట్టించుకునే నాథుడే లేరనీ ఆవేదన వ్యక్తం చేశారు. తమ కాలనీలో 30 కుటుంబాల వరకు ఉంటాయని వారంతా ఇదే సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు ఏప్రిల్ మొదటి వారంలోనే పనులు ప్రారంభించి తమ సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బండ శ్రీనివాస్, పింగిలి వేణుగోపాల్, కాంద్రపు శ్రీనివాస్, ఇండ్ల మల్లేష్, నస్పూరి తిరుపతి, పనాస లచ్చన్న, పెట్టెం సత్యం, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### సారు మా చేతి పంపుని

# బాగు చేయించరూ..!

**కడెం,మార్చి 23, సూర్య మేజర్ న్యూస్ :**
ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం, నిర్మల్ జిల్లా కలెక్టర్ వేసవి కాలంలో ప్రజలకి తాగు నీటి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు,





పంచాయతీ సెక్రటరీలకు సూచిస్తుంటే, కడెం మండలంలోని లింగపూర్ గ్రామంలో అందుకు విరుద్ధంగా గ్రామ పంచాయతీ సిబ్బంది నడుచుకుంటున్నారు. విషయంలోకి వెళితే లింగపూరు గ్రామ ఇందిరానగర్ కాలనీలోని చేతి పంపు సరిగా పనిచేయక సుమారుగా నెల రోజులు గడుస్తున్న పంచాయతీ సిబ్బంది చేతి పంపును బాగు చేయించాక పోవడంతో సుమారుగా 30 కి పైన కుటుంబాలు నీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. కలని వసూలు ఎన్ని సార్లు పంచాయతీ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని కలని వాసులు అంటున్నారు. చేతి పంపు చైన్ సరిగా లేకపోవడంతో నీరు తోడ లేని పరిస్థితి నెలకొంది అని కాలని వాసులు అంటున్నారు. వేసవి కాలం కావడంతో నీటి ఇబ్బంది తీవ్రం ఔతుంది అని , పంచాయతీ సిబ్బంది, అధికారులు స్పందించి కాలనిలో నీటి సమస్యను తొలగించాలని వారు కోరుతున్నారు.

# పాత్రికేయులకు అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా పుట్టిన రోజు వేడుకలు , సన్మానం

**వాంకిడి మార్చి 23,సూర్య మేజర్ న్యూస్**
వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ యందు వాంకిడి మండల పాత్రికేయులు అయిన దుర్గం సునీల్, దుర్గం రాకేష్ ల జన్మదిన వేడుకలను అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నాయకులు మాట్లాడుతూ పత్రిక రంగంలో వారికి మరింత ప్రగతి కలగాలని ఆకాంక్షిస్తూ విజయవంతం కావాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అశోక్ ,జయంత్ కుమార్ , భీం రావు, విఠల్, విజయ్ , విలాస్, రాజేంద్ర ప్రసాద్, అన్నారావు, పాండు జాడే, రమేష్ ,శ్రీధర్ , ప్రతాప్, సందీప్ ,రోషన్ తదితరులు పాల్గొన్నారు



# మూల్యాంకన విధులను పారదర్శంగా నిర్వహించాలి

**నిర్మల్ మార్చి 23, సూర్య మేజర్ న్యూస్**

జిల్లా విద్యాశాఖ అధికారి పి రామారావు నిర్మల్ జిల్లాలో సెయింట్ థామస్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షలకు సంబంధించిన స్పాట్ వాల్యూవేషన్ క్యాంపు నిర్వహించబడుతుందని, ఇందుకు విధులు కేటాయించబడ్డ సిసిఓలు, ఎసిఓలతో సమన్వయ సమావేశము నిర్వహించి, మూల్యాంకనం విధులు చాలా పారదర్శకంగా నిర్వహించాలని వారికి సూచించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 10వ తరగతి పరీక్షలు నిర్వహించబడుతున్నాయని, ప్రతీ పరీక్ష తదుపరి వివిధ జిల్లాల నుండి దాదాపు 1,27,748 జవాబు పత్రాలు జిల్లాకు చేరుతాయని, వీటి మూల్యాంకనంలో భాగంగా కోడింగ్ ప్రక్రియ కోసం విధులు కేటాయించబడ్డ సీసీవోలు ఏసివోలు తమ విధులను జాగ్రత్తగా, పారదర్శకంగా నిర్వహించాలని, ఎటువంటి పొరపాట్లు చేయరాదని ఆయన వారికి తెలియజేశారు.



ఈ సందర్భంగా ఆర్జేడీ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు, వరంగల్ సత్యనారాయణ రెడ్డి జూమ్ సమావేశం ద్వారా ఇక్కడి అధికారులకు క్యాంపు నిర్వహణకు సంబంధించి పలు సూచనలు చేశారు. జిల్లా విద్యాశాఖ అధికారి, క్యాంప్ అధికారిగా, ఏసీజీ ముదారపు పరమేశ్వర్ అసిస్టెంట్ క్యాంప్ అధికారిగా ఉంటారని, జవాబు పత్రాలు రాగానే వీరి ఆధ్వర్యంలో చీఫ్ కోడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ కోడింగ్ ఆఫీసర్లు జవాబు పత్రాల కోడింగ్ ప్రక్రియను మొదలు పెట్టి, కొనసాగిస్తారని, అనంతరం వచ్చే నెల 7వ తేదీ నుండి జవాబు పత్రాల మూల్యాంకనం కొనసాగుతుందని ఆయన తెలిపారు. ఇందుకోసం 60 మంది సీఈలు, 355 మంది ఏఈ లు, 120 స్పెషల్ అసిస్టెంట్ లను విధులలోకి తీసుకుంటామని, అందుకు కేటగిరీ ల వారీగా సీనియార్టీ జాబితాను రూపొందించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గతంలో చీఫ్ కోడింగ్ ఆఫీసర్ గా విధులు నిర్వహించిన అశోక్ వర్మ మరియు విద్యా సాగర్ లు తమ గత అనుభవాలను ఏసీఓ లకు వివరించారు. ఈ సంవత్సరం కూడా గత సంవత్సరం లాగే మూల్యాంకనం విధులను చక్కగా నిర్వహించి, విజయవంతంగా చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సహాయ గణాంక సమన్వయకర్త లింబాద్రి, సహాయ కోడింగ్ అధికారులు బి. లక్ష్మణ్ రావు, యన్. వేంకటేశ్వర్, ఎం. పరమేశ్వర్, రతన్ కుమార్, రమేష్ బాబు లు పాల్గొన్నారు.

## ఘనంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలు

**దస్తూరాబాద్. సూర్య మేజర్ న్యూస్**

మతోన్మాదం, మూఢాచారాలకు వ్యతిరేకంగా భగత్ సింగ్ 94వ వర్ధంతి వేడుకలను బుట్టాపూర్ గ్రామంలో ఆదివారం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ



సభ్యులు దుర్గం నూతన్ కుమార్ మాట్లాడుతూ భగత్ సింగ్ రాజ్ గురు సుఖదేవులు దేశ స్వాతంత్రం కోసం పోరాడి ఉరి కంభం ఎక్కారని. ఆ ముగ్గురు వీరుల తెగింపు ధైర్య సాహసం యువతకు ఆదర్శం కావాలి .మానవులను అణిచివేయడం ద్వారా మీరు వారి ఆలోచనలను చంపలేరు .విప్లవం మానవజాతికి శాశ్వత హక్కు స్వాతంత్రం ప్రతి ఒక్కరు జన్మ హక్కు .జీవితాన్ని ప్రేమిస్తాం మరణాన్ని ప్రేమిస్తాం మరణించి ఎర్ర పూల వనంలో ఉరికంబాన్ని ఎగతాలి చేస్తాం .నిప్పు రవ్వల మీద నిదురిస్తాం. చెవిటి వాడికి వినబడాలంటే శబ్దం చాలా బిగ్గరగా ఉండాలి అన్నాడు భగత్ సింగ్ మాటలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు దుర్గం నూతన కుమార్, బుట్టాపూర్ గ్రామ భగత్ సింగ్ యువజన సంఘం కార్యదర్శి బొమ్మెన సురేష్.అధ్యక్షులు మునేసుల శైలందర్. ఐద్వా ప్రజాతంత్ర మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు బలుగూరి రజిత . బుట్టాపూర్ మాజీ ఎంపిటిసి బొమ్మెన ఆనంద్. కార్ల రాజేందర్.గూడ శేఖర్ కాంగ్రెస్ పార్టీ యూత్ మండల అధ్యక్షుడు గుండా నరేష్. సిపిఎం గ్రామ కార్యదర్శి దుర్గం శంకర్ ప్రసాద్. వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షులు శ్రీనివాస్. ఉపాధ్యక్షులు మునేసుల రాజేశ్వర్. తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ ఉచ్చులో చిక్కి 2.12 లక్షలు పోగొట్టుకున్న యువకుడు

**మందమర్రి, మార్చి 23, సూర్య మేజర్ న్యూస్.**

సైబర్ నేరగాళ్ల ఉచ్చులో చిక్కుకున్న మందమరి పట్టణానికి చెందిన యువకుడు 2.12 లక్షలు పోగొట్టుకున్నాడు. సులభంగా డబ్బు సంపాదించండి కూర్చున్న చోట నుండి కదలాల్సిన పని కూడా లేదు, అలుపెరగకుండా ఆయాసం లేకుండా పని చేసుకునే వెసులుబాటు కల్పిస్తున్నాం రండి చేరండి అంటూ అమాయక యువకుడిని ఆకర్షించి గుళ్ళ చేశారు. సైబర్ నేరగాళ్లు. టెలిగ్రాంలో రెస్టురెంట్లకి రివ్యూ ఇస్తూ డబ్బులు సంపాదించవచ్చని ఇటీవల మందమర్రి పట్టణానికి చెందిన ఒక యువకుడికి టెలిగ్రాంలో ఓ మెసేజ్ వచ్చింది. సదరు యువకుడు దానికి ఒప్పుకొనగా సైబర్ నేరగాళ్లు అతడ్ని దాదాపు 3000 మంది ఉన్న టెలిగ్రాం గ్రూపులో కలిపారు. ముందుగా కొన్ని డబ్బులు ఇచ్చి ఆశ చూపారు. తర్వాత ఎక్కువ డబ్బులు సంపాదించడానికి పెట్టుబడి పెట్టమన్నారు. అధిక డబ్బులకు ఆశ పడిన వ్యక్తి 2.12 లక్షలు పెట్టుబడి పెట్టాడు. తర్వాత తన డబ్బులను తన అకౌంట్ కు ట్రాన్స్ఫర్ చేసేందుకు ప్రయత్నించగా విత్ డ్రా అవ్వలేదు. చరవాణిలో సైబర్ నేరగాళ్లను కాంటాక్ట్ చేసినా ఫలితం లేకపోవడంతో మోసపోయానని గ్రహించిన బాధిత యువకుడు పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. బాధితుని ఫిర్యాదు మేరకు ఎస్సై రాజశేఖర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## అంబేద్కర్ సమాజ రత్న అవార్డు గ్రహీతలు అశోక్ మహల్కార్ ,దుర్గం సందీప్ లకు సన్మానం

**వాంకిడి మార్చి 23,సూర్య మేజర్ న్యూస్**

అదిలాబాద్ పట్టణంలో ఫిబ్రవరి నెలలో రాష్ట్ర స్థాయి అంబేద్కర్ సమాజ్ రత్న అవార్డు గ్రహించిన భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహల్కర్ ,సమత సైనిక దళ్ కుమురం భీం



ఆసిఫాబాద్ జిల్లా ఇన్చార్జి దుర్గం సందీప్ లకు అంబేద్కర్ యువజన సంఘం వాంకిడి నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహితలు అశోక్ మహల్కర్ దుర్గం సందీప్ లు మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలు లక్ష్యాలను ముందుకు తీసుకు వెళ్ళడం లో కృషి చేస్తామని ,బుద్ధిని బోధనలే శాంతికి మార్గమని ప్రతి ఒక్కరూ బుద్ధుడు చూపిన మార్గంలో నడవాలని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి దుర్గం సునీల్ ,ఉపాధ్యక్షులు హంసరాజ్,కోశాధికారి విజయ్ ,కార్యదర్శి విఠల్ చునార్కర్ ఉప్రే, సమాజ అధ్యక్షులు కొబ్రగడే విలాస్ మహత్మా రాజేంద్రప్రసాద్ సభ్యులు భీం రావ్ పాండు జాడే రమేష్ ఇంద్రజిత్ అరుణ్ రోషన్ ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు బహుమతి ప్రధానం చేసిన ఎమ్మెల్సీ దండే విఠల్

**కాగజ్‌నగర్ ,సూర్య మేజర్ న్యూస్ :**

పెంచికల్ పేట్ మండల కేంద్రంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండే విఠల్ ఆధ్వర్యం లో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన క్రీడాకారులకు ఆదివారం ఎమ్మెల్సీ దండె విఠల్ చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు. మొదటి బహుమతి గొంట్లపేట్ టీమ్ వారికి 40000 నగదుతో పాటు షీల్డ్, రెండవ బహుమతి ఎక్కపల్లి టీమ్ వారికి 20000 నగదుతో పాటు షీల్డ్ ను ఎమ్మెల్సీ దండే విఠల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల్లో గెలుపు ఓటములు సహజమని, క్రీడలతో మానసిక ఉల్లాసం



కలుగుతుందని అన్నారు. క్రీడలతో యువకులు పోరాటం స్ఫూర్తిని నింపుకోవాలని సూచించారు. అదే విధంగా మండల కేంద్రంలోని పలు సీసీ రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్సీ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధియే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్య ఉద్దేశ్యమని, రానున్న రోజుల్లో ప్రతి గ్రామాలకు మూల మూలన సిసి రోడ్ వేయించే బాధ్యత తమ ప్రభుత్వానిదే అని హామీ ఇచ్చారు. మిగతా గ్రామాల్లో సైతం త్వరలోనే నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ సిడం గణపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు, అభిమానులు, ప్రజలు పాల్గొన్నారు.


## మద్యం మత్తులో కన్న కొడుకు పై హత్యా యత్నం

**కాగ జ్ నగర్ సూర్య మేజర్ న్యూస్ మార్చ్ 23**

కొమరంభీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ మండలంనజురుల్ నగర్ విలేజ్ నంబర్ (8) లో సచిన్ తన భార్యను మానసికంగా శారీరకంగా తరచూ హింసించడం వలన తన కుమారుడైన సమ్రిస్ తన తల్లిని తీసుకొని వెళ్లి ఒక యాజమాన్యం దగ్గర పనిచేస్తూ అతని దగ్గర ఒక రూములో కిరాయి ఉంటూ తల్లి,కొడుకు జీవనం కొనసాగించారు.సమ్రిస్ అనారోగ్య కారణాలవల్ల తిరిగి తమ తల్లిని తీసుకొని ఇంటికి వచ్చాడు. తన తండ్రి రాత్రి సమయంలో మద్యం మత్తులో రాత్రి కరెంట్ షాక్ పెట్టి కొడుకును చంపడానికి ప్రయత్నం చేశాడు. కానీ అదృష్ట వశాత్తూ కరెంటు పోవడం వలన ప్రయత్నం విఫలం అయింది .అయితే రాడుతో సమ్రిస్ ను చితకబాదాడు. తలపై తీవ్ర గాయాలై రక్తం వస్తుండడంతో స్థానికులు దగ్గరలో ఉన్న వైద్యుని వద్దకు తీసుకొని వెళ్లారు.అనంతరం ఇస్గాం పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

## హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గడ్డం వినోద్

**బెల్లంపల్లి, మార్చ్ 23, సూర్య మేజర్ న్యూస్:**



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం లోని వేమనపల్లి మండలంలో రూ 1.93 లక్షల అంచనా వ్యయంతో చామనపల్లి, కుష్ణపల్లి గ్రామాల మధ్యలో చేపట్టనున్న హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణ పనులను ఆదివారం రోజున బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం పల్లెల్లో రవాణా సౌకర్యాన్ని మరింత మెరుగుపరిచేందుకు దశలవారీగా నిధులను విడుదల చేస్తుందని, ప్రజా సంక్షేమానికి నిరంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని అన్నారు.

## ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికుల ముందస్తు అరెస్టు

**లక్సెట్టిపేట, మార్చి23, సూర్య మేజర్ న్యూస్ :**

లక్సెట్టిపేట మండల పరిధిలో పనిచేస్తున్న ఆశా వర్కర్లను, మధ్యాహ్న భోజన కార్మికులను పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. తమకు




కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆశావర్కర్లు, మధ్యాహ్న భోజన కార్మికులు సోమవారం చలో హైదరాబాద్ కు పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో వారు హైదరాబాద్ కు వెళ్లకుండా లక్సెట్టిపేట, జన్నారం మండలాల్లో ఆశా వర్కర్లను, మధ్యాహ్న భోజన కార్మికులను పోలీసులు ముందస్తు అరెస్టు చేశారు.

